సాక్షి
బుధవారం : 09/09/2009



మీ నాన్నకు ఇతరులు సాధించిన స్పోర్ట్స్ రికార్డులు మాత్రమే తెలిసేవి.
మీరు పేజీ తిప్పితే చాలు, లోతైన విశ్లేషణలు.

Fire Fox users download the font



Bharat Matrimony
Eg : 21, Reddy Girl
SEARCH

e-paper
click to download



# లండన్‌లో వైఎస్ సంతాప సభ



లండన్: అపర భగీరథుడు, దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డికి, ఆయనతో పాటు హెలికాప్టర్ ప్రమాదంలో దుర్మరణం పాలయినవారికి లండన్ తెలుగు సంఘం(తాల్) అశ్రు నయనాలతో నివాళులు అర్పించింది. వైఎస్ సంస్మరణార్థం సెప్టెంబర్ 6న ఏర్పాటు చేసిన సంతాప సభకు తాల్ కార్యవర్గ సభ్యులు, వైఎస్ అభిమానులు హాజరయ్యారు. కార్యక్రమంలో పాల్గొన్న పలువురు వైఎస్‌తో తమకున్న అనుబంధాలను గుర్తు చేసుకున్నారు.



తాల్ అధ్యక్షులు డాక్టర్ దాసోజు రాములు మాట్లాడుతూ పేదల అభ్యున్నతికి చిత్తశుద్ధితో కృషి చేసిన ప్రజా సేవకుడు వైఎస్ అని కీర్తించారు. పులిలా బతికిన వైఎస్ పులుల సంరక్షణ కేంద్రంగా ఉన్న నల్లమలలో కన్నుమూశారని తాల్ ఉపాధ్యక్షులు చదలవాడ మహేష్ అన్నారు. వైఎస్ హఠాన్మరణం ఆంధ్రప్రదేశ్‌కు తీరని లోటని తాల్ ట్రస్ట్ ఛైర్మన్ బోయళ్ల రామానాయుడు అన్నారు. బాల్యంలో వైఎస్ చేతుల మీదుగా ఆశీస్సులు అందుకోవడం తన జీవితంలో జరిగిన గొప్ప సంఘటనని ధవల గిరి గుర్తు చేసుకున్నారు.

శ్రీనాథ్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, మట్టా రెడ్డి, విజయలక్ష్మి, ప్రశాంత్‌రెడ్డి తదితరులు వైఎస్ శ్రీవలను కొనియాడారు. వైఎస్‌తో పాటు విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన పైలట్‌లు భాటియా, ఎంఎస్ రెడ్డి, ప్రిన్సిపల్ సెక్రటరీ సుబ్రమణ్యం, భద్రత ప్రధానాధికారి వెస్లీ కుటుంబాలకు 'తాల్' ప్రగాఢ సంతాపాన్ని, సానుభూతిని తెలిపింది. వీరందరి ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థించింది.

**More Headlines**

| | |
|---|---|
| ▪ వైఎస్‌కు దక్షిణాఫ్రికా ప్రవాసుల నివాళి | ▪ న్యూజెర్సీలో వైఎస్ సంస్మరణ సభ |
| ▪ సౌదీఅరేబియా తెలుగు కళా సమితి నివాళి | ▪ హెచ్1బీ వీసాలకు తగ్గిన ఆదరణ |
| ▪ గల్ఫ్ దేశాలకు తగ్గిన వలస | ▪ అమెరికాలో కాశ్మీర్ హిందూ ఫౌండేషన్ |
| ▪ కుమార్తెలను హత్య చేసిన ప్రవాస మహిళ | ▪ నవంబర్‌లో కెవిన్ రడ్ భారత పర్యటన |
| ▪ ఆందోళనకారులపై విద్రోహం కేసు | ▪ వైఎస్ మృతికి కాటన్ మనవడి సంతాపం |
| ▪ డాక్టర్ వైఎస్ భారతరత్న ఇవ్వాలి | ▪ వైఎస్ స్థానాన్ని ఎవరూ భర్తీ చేయలేరు |
| ▪ డాక్టర్ వైఎస్‌కు 'తామా' నివాళి | ▪ షికాగోలో వైఎస్ సంతాప సభ |
| ▪ వైఎస్‌కు మలేసియా తెలుగు క్రైస్తవుల నివాళి | ▪ సింగపూర్‌లో వైఎస్ సంతాప సభ |